# మనం వరంగల్

ఉమ్మడి జిల్లా అనుబంధం

బుధవారం, నవంబర్ 8, 2023 పేజీలు :




హ్యాట్రిక్ కొట్టి

## చరిత్ర సృష్టించబోతున్నాం

- ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి
- గొర్రెకుంట గ్రామంలో జన ప్రభంజనం ప్రచారానికి వచ్చిన చల్లా కి ఘన స్వాగతం పలికిన గ్రామ ప్రజలు

**వరంగల్ టౌన్, నవంబర్ 7, మనం న్యూస్ :** పరకాల నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో హ్యాట్రిక్ విజయం సాధించి పరకాల చరిత్రను తిరగరాయబోతున్నామని పరకాల బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మంగళవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 15 వ డివిజన్ పరిధిలోని గొర్రెకుంట గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ ఒక ప్రణాళికతో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళు _న్నారు. చరిత్రలో నిలిచిపోయేలా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నేరుగా ప్రజలకు చేరవేస్తున్నారు. అలాంటిది నేడు రాష్ట్రంలో దొంగల హడావిడి ఎక్కువైంది. వారికి ఓటు అనే ఆయుధంతో తగిన బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైంది. 60 సంవత్సరాలు అధికారంలో ఉండి ప్రజలను విస్మరించిన కాంగ్రెస్ పార్టీ నేడు ఎన్నికలు రాగానే ఆరు గ్యారిటీలు అని మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మళ్లీ మోసం చేయాలని వస్తున్నారు. ప్రజల గమనించాలి పదేండ్ల ముందు మన జీవన విధానం నేడు మన జీవన విధానం ఎలా ఉందో 60 ఎండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ చేయలేని పనులు పదేండ్లలో కేసీఆర్ చేసి చూపెట్టారు. నేడు తెలంగాణ రాష్ట్రం దేశంలో అగ్రగామిగా నిలిచింది అంటే దాని వెనకాల కేసీఆర్ కృషి ఎంతో ఉంది. గత ఎన్నికల్లో మేనిఫెస్టోలో లేని ఎన్నో సంక్షేమ పథకాలు అమలుచేశాం మళ్లీ కేసీఆర్ భరోసాలో ఇచ్చిన హామీలను అమలు చేసే దమ్ము కేసీఆర్ కి ఉందన్నారు. మీకోసం, మీ సంక్షేమం కోసం, యువత బంగారు భవిష్యత్ కోసం అహర్నిశలు కృషి చేస్తూ మీకు ఎల్లవేళలా అండగా ఉండే బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆదరించాలని, మూడోసారి కేసీఆర్ ని ముఖ్యమంత్రిని చేయాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘన్‌పూర్‌లో

## గెలిచేది కాంగ్రెస్ పార్టీనే

- ఏం కడియం శ్రీహరి పోలీసులతో బెదిరిస్తున్నావా
- రాష్ట్రంలో అధికారంలోకి వస్తున్నాం
- నియోజకవర్గ ప్రజలు మా పార్టీ వెంటే ఉన్నారు
- మా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ డైనమిక్ లీడర్
- స్టేషన్ ఘన్‌పూర్ కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర



**స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 7, మనం న్యూస్ :** మా రాష్ట్ర అధ్యక్షుడు డైనమిక్ లీడర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తున్నది స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారు ఏం కడియం శ్రీహరి పోలీసులతో చెప్పి మా కార్యకర్తలపై కేసులు పెట్టిస్తావా బెదిరిస్తున్నావట అని కడియం శ్రీహరిని తీవ్రంగా హెచ్చరించారు. కార్యకర్తలకు భరోసా నిస్తూ నా నెంబర్ తీసుకోండి బెదిరింపులకు అదిరేది కాదు ఇందిర .. ఒక్క కాల్ చేస్తే మీ ముందుకు వస్తా మిమ్మల్ని కాపాడుకుంటా కార్యకర్తల్ని కంటికి రెప్పగల కాపాడుకుంటా, స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా ఒక మహిళగా నన్ను ఆశీర్వదించండి జెండా ఎగరవేస్తాం అంటూ ఆవేశపూరితంగా స్టేషన్ ఘన్‌పూర్



కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర అన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలో ఎన్నికల నామినేషన్ పత్రాన్ని రిటర్నింగ్ అధికారి రామ్మూర్తికి అందజేసిన -మిగతా 2లో

## అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తాం

- కాంగ్రెస్ పార్టీ కి అవకాశం ఇవ్వండి
- వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి

**హనుమకొండ, నవంబర్ 7, మనం న్యూస్ :** ఒకసారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వండి అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తామని 59 వ డివిజన్ ప్రజా దీవన యాత్రలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ప్రజాదీవన యాత్రలో భాగంగా మంగళవారం హన్మకొండ 59 వ డివిజన్ లో అల్లిపుర మెయిన్ రోడ్, ఎక్సైజ్ కాలని రోడ్ నంబర్-9, భవాని నగర్, ఇందిరా నగర్, స్నేహ నగర్ టెంపుల్ రోడ్ నంబర్.12, వికాస్ నగర్, భవాని నగర్ సర్కిల్, శ్రీనివాస్ కాలని, సుమంగళి ఫంక్షన్ హాల్ మీదుగా సాగి తిరుమల బార్ జంక్షన్ వద్ద ముగిసింది. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఇటు వరంగల్



పశ్చిమలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ అధికరారంలోకి వస్తుంది.ఏ అకాంక్షలతోనైతే సోనియా గాంధీ తెలంగాణా రాష్ట్రాన్ని ఇచ్చిందో ఏ ఆకాంక్షలు నెరవేరక పోవడంతో ప్రజలు బిఆర్ఎస్ పార్టీని గద్దేదిన్చుతారని అన్నారు. ప్రభుత్వం అకారంలోకి రాగానే కాంగ్రెస్ -మిగతా 2లో

భారీగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో

## నామినేషన్ దాఖలు చేసిన సింగపురం ఇందిర

**స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 7, మనం న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం శివాజీ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన మీటింగ్ కు ముఖ్యఅతిథిలుగా వరంగల్ పార్లమెంట్ ఇంచార్జ్ ఉత్తమ్ రావు దాల్వి, మాజీ పార్లమెంట్ సభ్యులు సిరిసిల్ల రాజయ్య, స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ ఇంచార్జి కైలాస్ నేత కార్యక్రమాన్ని ఉద్దేశించి సింగపురం ఇందిర మాట్లాడుతూ నిజంగా చాలా ఆనందంగా ఉంది నా కుటుంబ సభ్యులు



లాగా నన్ను భావించి నా నామినేషన్ దాఖలు కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు నా హృదయపూర్వక ధన్యవాదాలు, రానున్న రోజులలో కూడా ఇలాగే నన్ను ఆదరించాలని కోరారు. కేసీఆర్ ప్రభుత్వం గడచిన పది సంవత్సరాలలో దళిత గిరిజన బడుగు



బలహీన వర్గాలకు ఏ ఒక్క పథకం కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదు మళ్ళీ ఇప్పుడు -మిగతా 2లో

## బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ పర్యటన విజయవంతం చేయాలి

**పర్వతగిరి, నవంబర్ 7, మనం న్యూస్ :** వర్ధన్నపేట నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ ఎన్నికల ప్రచార పర్యటనను జయప్రదం విజయవంతం చేయాలని వర్ధన్నపేట బీఆర్ఎస్ పార్టీ ఎలక్షన్ అబ్జర్వర్ కరిమిళ్ళ బాబురావు  కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పర్వతగిరి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో మంగళవారం అన్ని గ్రామాల పార్టీ సమన్వయకర్తలతో మీటింగ్ నిర్వహించారు. బుధవారం మండలంలోని పర్వతగిరి మండల పరిధిలోని పలు గ్రామాల్లో వర్ధన్నపేట నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ ప్రచార కార్యక్రమం ఉందని,పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమాన్ని గ్రామాల్లో విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కుమార్, ఎంపీపీ కమల, జెడ్పిటిసి సింగులాల్, వైస్ ఎంపీపీ రాజేశ్వరరావు, పర్వతగిరి ఎంపీటీసీ మాడుగుల రాజు, మాజీ జెడ్పిటిసి మేడిశెట్టి రాములు, నాయకులు కొయ్యల రాజు, ఏకాంతం, జితేందర్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి అంటే...

**మొదటి పేజీ తరువాయి...** పార్టీ అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తామని అన్నారు.  వరంగల్ పశ్చిమ ప్రజలు ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ పాలనతో విసుగు చెందారని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు  పి రవి కిరణ్, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, గ్రంధాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న, మాజీ కార్పొరేటర్లు తోట ఏ.నాగరాజు, జిల్లా సోషల్ మీడియా కో-ఆర్డి నేటర్ కేతిడి దీపక్ రెడ్డి, మహమ్మద్ మజ్హర్, జిల్లా మహిళా చైర్మన్ బంక సరళ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్ యాదవ్, నాయిని లక్ష్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘన్‌పూర్‌లో ...

**మొదటి పేజీ తరువాయి....** అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు రైల్వే బ్రిడ్జి శివాజీ సెంటర్లో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తప్పకుండా అధికారంలోకి వస్తుందని ఈ నియోజకవర్గంలో ఇద్దరు దద్దమ్మ ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు ఉండి ఏ ఒక్క పని కూడా చేయలేదని డిగ్రీ కాలేజీ రాలేదు వంద పడకల ఆసుపత్రి రాలేదు ఇంతకాలం ఏం చేశారంటూ ఆమె ప్రశ్నించారు. రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు తప్పకుండా కటకటాలకు వెళతాడని ఈ నియోజకవర్గంలో అందరూ స్థానికేతరులే వచ్చి వెళ్ళారని ఈసారి కూడా కడియం శ్రీహరి ఓటమి చవిచూస్తాడని ప్రజలు అందుకు సిద్ధంగా ఉన్నారని గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కాపాడుకొని 10 సంవత్సరాలు వేచి చూశారని ఈసారి ఇందిర ను గెలిపిస్తామంటూ శపథం చేస్తున్నారని ఆమె అన్నారు.ఎవరు ఎన్ని కుట్రలు కుతంత్రాలు పన్నిన తప్పకుండా ప్రజలు సింగపురం ఇందిర ను గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని అందుకోసమే మహిళలు పెద్ద ఎత్తున నా సభకు రావడం సంతోషదాయకమన్నారు వారికి ప్రత్యేకంగా చేతులెత్తి దండం పెడుతున్నానని అన్నారు. ఈ సభలో మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, మండల పార్టీ అధ్యక్షుడు శిరీస్ రెడ్డి, కొలిపాక సతీష్, వెంకటేశ్వర రెడ్డి, వరలక్ష్మి, చిరంజీవి, చింత ఎల్లయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ బిక్షపతి, శివునిపల్లి నాయకులు మల్లేశం, జగదీష్ రెడ్డి, మంచాల ఎల్లయ్య, చెవుల యాదగిరి, సతీష్ రెడ్డి, నరేందర్ రెడ్డి, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు

## భారీగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో...

**మొదటి పేజీ తరువాయి...** ఈ నియోజకవర్గం టిఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి మళ్లీ దీవించండి అభివృద్ధి చేస్తానని మాయమాటలు చెబుతున్నాడు గడిచిన 30 ఏళ్లలో ఏ పార్టీ అధికారంలో ఉన్న తను కూడా ఆ పార్టీలో ఉన్నాడు అప్పుడు గుర్తు రానటువంటి అభివృద్ధి ఇప్పుడు ఎలా చేస్తాడు చెప్పాల్సిన అవసరం ఉంది మీరు అభివృద్ధి చేసిన అంశాలు ఏమీ లేవు మూడు నెలల క్రితం మీరు కూడా స్టేషన్ ఘనపూర్ లో ఎలాంటి అభివృద్ధి జరగలేదని పత్రిక ముఖంగా చెప్పిన విషయం నిజం కాదా దీనిపై మీరు ఎక్కడైనా చర్చా వేదికపై మాట్లాడేందుకు మేము సిద్ధంగా ఉన్నాము ఆనాడు విద్యాశాఖ మంత్రిగా ఉండి కూడా స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గానికి ఒక డిగ్రీ కాలేజ్ తీసుకురాలేని మీరు ఈనాడు అభివృద్ధి చేస్తాననడం చాలా విచిత్రంగా ఉంది, రానున్న రోజులలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలను తప్పక అమలు చేస్తామని, స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి అభివృద్ధి కావాలో అలాంటి అభివృద్ధి చేసి చూపెడతానని ఈ సభ ముఖంగా మీకు మాట ఇస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, మహిళా నాయకురాళ్ళు, గ్రామ శాఖ అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## ఘనంగా మంగళవారం సువార్త పండుగ

**అనంతపురం, నవంబర్ 7, మనం న్యూస్ :** నవంబర్ 7,8,9 తేదీలలో గవర్నమెంట్ బాయ్స్ జూనియర్ కాలేజ్ గ్రౌండ్, న్యూ టౌన్ అనంతపురం లో ప్రతిరోజు సాయంత్రం జరుగనున్న సువార్త పండుగలు 7 వ తేది మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సువార్త పండుగలకు ముఖ్యాతిథులుగా డాక్టర్ జాన్ వెస్లీ, బ్లెస్సీ వెస్లీ పాల్గొన్నారు. అనంతపురం సువార్త ఉత్సవాల్లో ఎర పాల్గొని మీ కుటుంబ సభ్యులకు తెలియజేయండని నిర్వాహకులు కోరారు.






## పల్లా రాజేశ్వర్ రెడ్డిని ఓడించాలని బీఆర్ఎస్ సర్పంచ్ ప్రచారం

### -భూకబ్జాలు చేసిన పల్లాను కెసిఆర్ ఇంటికే పంపించాలి

**జనగామ, సెప్టెంబర్ 7, మనం ప్రతినిధి :** జనగామ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డిని చిత్తుగా ఓడించాలని  బీఆర్ఎఎస్ సర్పంచ్ కళ్లెం ప్రభాకర్ రెడ్డి జనగామ ప్రజలకు పిలుపునిచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం నెమరుగోమ్ముల గ్రామంలో 286 మంది ప్లాట్లు అక్రమంగా ఆక్రమించాడని



బాధితులు గత కొన్నిరోజులుగా ఆందోళన కార్యక్రమాలు చేస్తున్న విషయం తెలిసిందే. అట్లాగే మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ మండలం వెంకటాపూర్ గ్రామం సర్వే నెంబర్ 796 లో 3 ఎకరాల తన భూమిని పల్లా కబ్జా చేశారని ఆరోపిస్తూ  సర్పంచ్ కళ్లెం ప్రభాకర్ రెడ్డి నెమరుగోమ్ముల బాధితులతో కలిసి జనగాం చేరుకున్నారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని చౌరస్థలో పల్లాకు ఓటు వేయొద్దని ప్రచారం నిర్వహించారు.

## సమాజ అభివృద్ధికి దోహదపడే వ్యక్తిని ఎన్నుకోవాలి





**వరంగల్, నవంబర్ 7, మనం న్యూస్ :** సమాజం యొక్క అభివృద్ధి ప్రజల సంక్షేమం గురించి ఆలోచించే నాయకులను ప్రజలు ఎన్నుకొని ప్రజలను గందరగోళానికి గురిచేసి, అభివృద్ధి చేయకుండా ఆగం చేసే చీడపురుగుల్లాంటి నాయకులను తరిమికొట్టాలి ఎమ్మెల్యే నరేందర్ అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం శివనగర్ రైల్వే స్టేషన్ రోడ్ లోని సాయి కన్వెన్షన్ హాల్లో ఫెర్టిలైజర్ అండ్ ఫెస్ట్ సైట్స్,సీడ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నరేందర్ కు మద్దతుగా ఏర్పాటు చేసిన సమావేశానికి వరంగల్ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్, రాష్ట్ర రైతు విమోచన చైర్మన్ నాగుర్ల వెంకటేషర్లు హాజరయ్యారు. అసోసియేషన్ సభ్యులు తమ అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యే నరేందర్ కు తమ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక పేద బిడ్డకి ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే కలెక్టరేట్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, ఇన్నర్ రింగ్ రోడ్, బస్ స్టేషన్, రోడ్లు, మోరీలు, 24 అంతస్థుల హాస్పిటల్, బస్తి దవాఖాన, అండర్ గ్రౌండ్ డక్ట్, బండ్ అభివృద్ధి ఇలా ఎక్కడిక్కడ గొప్పగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది ఇంత గొప్పగా చరిత్రలో నాకు ఇచ్చిన ఐదు సంవత్సరాల కాలవ్యవధిలో రెండు సంవత్సరాలు కరోనాలో పోయిన చరిత్రలో నిలిచిపోయే విదంగా అభివృద్ధి చేశా. నియోజకవర్గంలో అన్నివర్గాల ప్రజలు గులాబి పార్టీకి అండగా ఉన్నారని ఎదో జరిగిపోనట్టు కాంగ్రెస్ నాయకులు పుకార్లు షికార్లు చేసినంత మాత్రాన బిఆర్ఎస్ నాయకత్వానికి ఎం ఒరిగేది లేదన్నారు. మైనారిటీలంతా ఏకమై ఒక్కటిగా రోజు కొన్ని వందలమంది నాకు మద్దుతూగా సమావేశాలు ఏర్పాటు చేసి నన్ను ఆశీర్వదిస్తున్నారు జక్కలొద్దిలో నా మీద పూర్తి నమ్మకంతో 8వేల మంది నాకు మద్దతు తెలిపి పార్టీలో చేరారు. ప్రజల బాగు కోసం కమిట్మెంట్ తొ పని చేస్తున్న అందుకే నాకు ప్రజలు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానాలు చేస్తున్నారు. ఇప్పుడు వస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి పరకాల అవ్వగారిల్లు వరంగల్ తూర్పు అత్తగారిల్లు అని మాట్లాడి వరంగల్ పోయి తప్పు చేశా అని మాట్లాడారు వాళ్లు ఇప్పుడు ఏ మొఖం పెట్టుకొని వస్తున్నారు. 5 ఏండ్లు ఇక్కడ లెనోళ్ళకు ఎట్లా ప్రజలు ఓట్లు వేస్తారు. రాజకీయాలు,పార్టీలు ఏవైనా ప్రజల అభివృద్ధి చక్రం నడవాలి అందుకే గొప్పగా అభివృద్ధి చేస్తున్న బిఆర్ఎస్ సర్కారును గెలిపించండి. కరోనా కష్టకాలంలో ఇప్పుడు బీజేపీ కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసే వారు అందుబాటులో లేరు నేను ప్రజల్లో ఉండి 25 వేల మందికి నిత్యవసరకులు పంపిణీ చేసి రెమెడీసివర్ ఇంజక్షన్లు బెడ్స్ అందించాను

ఇప్పుడు వచ్చే ఈ కాంగ్రెస్ బిజెపి నాయకులు ఒకరు ఫామ్ హౌస్ లో మరొకరు పౌల్ట్రీ లో ఉన్నారు తప్ప ప్రజల బాగోదు చూడలేదు అయినా ఈ వర్ధన్నపేట, వంచనగిరి వాళ్లకు మన గోస పట్టదు అందుకే ఈ ప్రాంత బిడ్డగా ఇక్కడ స్థితిగతులు తెలిసిన బిడ్డగా నన్ను ఎన్నుకోండి మరింత గొప్పగా అభివృద్ధి చేసి చూపిస్తా... ఫెర్టిలైజర్, ఫెస్టిసైడ్స్ సీడ్స్ అసోసియేషన్ వారికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి నా పూర్తి సహాయ సహకారాలు అందిస్తూనే ఉన్నాను మునుముందు మీ అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యి మీకు అన్ని విధాలా అండగా ఉంటాను, కారు గుర్తుపై ఓటు వేసి నన్ను అఖండ మెజారిటీతో గెలిపించండన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఫర్టిలైజర్ పెస్టిసైడ్స్, సీడ్స్ డీలర్ వెల్ఫేర్ అసోసియేషన్ పెద్దలు, డీలర్స్ పాల్గొన్నారు

## కొండేటి శ్రీదర్ ను గెలిపించాలంటూ బీజేపీ సభ్యులు జోరుగా ప్రచారం



**వర్ధన్నపేట, నవంబర్ 7, మనం న్యూస్ :** వర్ధన్నపేట నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండేటి శ్రీధర్ ను గెలిపించాలని అభ్యర్థిస్తూ ఇంటింటి ప్రచార కార్యక్రమం కడారి గూడెం గ్రామం బూత్ నెంబర్ 224 లో ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొండేటి శ్రీధర్ కూతురు కొండేటి శిరీష ముఖ్యఅతిథిగా పాల్గొని ఓటర్లను కమలం గుర్తుకు ఓటు వేసి స్థానికుడు వర్ధన్నపేట ముద్దుబిడ్డ మృధు స్వభావి అందరి కష్టాలను తీర్చే మనిషి శ్రీధర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా మోర్చా నాయకురాలు గార్లపాటి మంజులా రెడ్డి రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు జడ సతీష్, జిల్లా నాయకులు కుందూరు మహేందర్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి పింగిలి సంపత్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు పింగిలి రాజేందర్ రెడ్డి, మండల యువమోర్చా అధ్యక్షులు చెంగల సురేష్, భూత్ అధ్యక్షులు బండారి ప్రశాంత్, చిర్రా రాకేష్ గౌడ్, మండల కార్యవర్గ సభ్యులు రాజేందర్ రెడ్డి, ఇటికాల ప్రశాంత్, గజ్జల దేవేందర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాలకుర్తిలో దయాకర్ రావు గెలుపు కోసం బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



**పాలకుర్తి, నవంబరు 7, మనం న్యూస్ :** రాబోయే ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు గెలుపు కోసం పాలకుర్తి మండల కేంద్రంలో మంగళవారం 53 వ బూత్ ఇంచార్జి జెడ్పిటిసి పుసకూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివృద్ధి చేసిన మంత్రి దయాకర్ రావును భారి మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 53, బూత్ నాయకులు కమ్మగాని రమేష్, కాటబత్తిని రమేష్, సలేంద్ర సోమన్న, పన్నీరు సారంగపాని, కమ్మగాని సుధాకర్, ఏనుగుతల అశోక్, ఎండి యాకుబ్, సలేంద్ర శేఖర్, బొమ్మశెట్టి కుమార్, శేరు వెంకన్న, ఎండి రాజ్ మహ్మద్, వంగ అశోక్, చిలువేరు సోమయ్య, ఎండి తాహిర్, ఎండి రహీమ్, గాదే నర్సిరెడ్డి, బొమ్మశేట్టి సుధాకర్, బొమ్మశెట్టి సోమనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## పురుగుమందు తాగి యువకుడు ఆత్మహత్య



**వాజేడు, నవంబర్ 7, మనం న్యూస్:** వాజేడు మండల పరిధిలో గల చంద్రుపట్ల గ్రామంలో గట్టి నవీన్ 19 పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మంగళవారం గ్రామస్తుల ద్వారా వెల్లడైంది. గట్టి నవీన్ దగ్గర బంధువుల సమాచారం మేరకు గట్టి లలిత, స్వామి దంపతులకు ఏకైక పుత్రుడు, తనకు రెండు లక్షల 50 వేల రూపాయల ద్విచక్ర వాహనం కొనివ్వమని తల్లిదండ్రులు అడగగా తల్లిదండ్రులు నిరాకరించడంతో మనస్థాపన గురై గత తొమ్మిది రోజుల క్రితం పురుగుమందు తాగడంతో గమనించిన తల్లిదండ్రులు హన్మకొండలోని ప్రైవేటు వైద్యశాలలో చేర్చి వైద్యం చేయిస్తుండగా సోమవారం మృతి చెందాడు. అక్కడినుండి మృతదేహాన్ని చందపట్ల గ్రామానికి తరలించి మంగళవారం దహన సంస్కారాలు నిర్వహించారు. గట్టి లలిత, స్వామి దంపతులకు ఒక్కడే కొడుకు కావడంతో వారి కుటుంబంలో విషాదఛాయలు అములుకున్నాయి

# మరోసారి మోసపోవద్దు

**-కాంగ్రెస్‌తోనే అభివృద్ధి**
**-జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరు ప్రతాపరెడ్డి**



**నర్మెట్ట, నవంబర్ 7, మనం న్యూస్ :** ముఖ్యమంత్రి కేసీఆర్ మాయమాటలు మరోసారి నమ్మవద్దని అభివృద్ధి అంటూ రాష్ట్రాన్ని అప్పులకుప్ప చేశారని కాంగ్రెస్తోనే అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ జనగామ నియోజకవర్గ అభ్యర్థి కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు. మండలంలోని హనుమంతపూర్ ఇప్పలగడ్డలలో పార్టీ శ్రేణులతో కలిసి మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆయన బిఆర్ఎస్ పాలనపై ధ్వజమెత్తారు. కెసిఆర్ మాటలన్నీ నీళ్ల మూటలేనని దళిత ముఖ్యమంత్రి, దళిత బంధు, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, బీసీ బందు, ఉద్యోగ ఉపాధి, నిరుద్యోగ భృతి, పంట నష్టపరిహారం, రుణమాఫీ అన్ని తుంగలో తొక్కి కొత్త హామీలను నెత్తిన ఎత్తుకున్నారని రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశాడని యువతను రోడ్డున పడేశారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 6 గ్యారంటీల పథకాలను అమలు చేయడంతో పాటు ప్రస్తుతం కొనసాగుతున్న పథకాలను సైతం అమలు చేస్తారని తెలిపారు. ప్రజలు ఒక్కసారి ఆలోచించి మోసపోకుండా కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తాను నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని గతంలో నరమట మండలమే తనకు రాజకీయ భిక్ష రుణాన్ని తీర్చుకునే అవకాశం మండల ప్రజలు తనకుఇవ్వాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా వంగాల గోవర్ధన్ ఆర్ అంజయ్య పొలాల లక్ష్మయ్య ల ఆధ్వర్యంలో సుమారు వందకు పైగా బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి గంగం నర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్ నాగంపల్లి శ్రీనివాస్, నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు యాట క్రాంతి కుమార్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ పాలన నుంచి విముక్తి కావాలి

**-కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ కార్యకర్తలు**



**నర్సంపేట, నవంబర్ 7, మనం న్యూస్ :** కేసీఆర్ పాలన నుండి విముక్తి కలగాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి కి సర్వాపురం ప్రజలు విన్నవించుకున్నారు. నర్సంపేట పట్టణం సర్వాపురం 4,6,16 డివిజన్ ల నుంచి 250 కుటుంబాలు బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరినారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ కుటుంబ పాలన నుండి విముక్తి కలగాలని కోరినారన్నారు. నర్సంపేట పట్టణంలోని కొప్పు అశోక్, గాంధీ, ఈదుల శ్రీను, ఈదుల స్వామి, చేరాలు, సందీప్, ప్రదీప్ ఆధ్వర్యంలో వారితో పాటు 250 కుటుంబాలు కాంగ్రెస్ నాయకత్వాన్ని బలపరుస్తూ కాంగ్రెస్ పార్టీలో చేరినారన్నారు. ప్రతి ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, మీరు ఇచ్చే ధైర్యమే నాకు బలం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సోనియమ్మ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలు అమలులోకి వస్తాయని, ముఖ్యంగా మహిళలకు 2500 వంటగ్యాస్ 500, 200 యూనిట్ల విద్యుత్తు ఉచిత సరఫరా తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 10 లక్షల నుండి 20 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేస్తామని, నిరుద్యోగులకు ఉద్యోగ భృతి 3016 రూపాయలు, విద్యార్థులకు 5 లక్షల వరకు ఉన్నత చదువులకు అవకాశం కల్పిస్తామని అన్నారు. ద్వారక పేట, సర్వాపురం గ్రామాలు ప్రత్యేక గ్రామపంచాయతీలుగా ఉన్నప్పుడు వాటిని నర్సంపేట మున్సిపాలిటీలో కలిపి భూములకు విలువలు వచ్చేలా చేసామని మున్సిపాలిటీ లో కలిస్తే మౌలిక వసతులకు వస్తాయని ఆ రోజు మున్సిపాలిటీలో కలిపామని ఈ ప్రాంత స్థానిక ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం వల్ల మౌలిక వసతులు కల్పించడంలో విఫలమయ్యారని, సర్వాపురం మౌలిక వసతులను కల్పించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని అన్నారు. ఈనెల 30 వ తేదీన జరిగే శాసనసభ ఎన్నికలలో చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో కాంగ్రెస్ పార్టీని గెలిపించి ఇందిరమ్మ రాజ్యాన్ని ఏర్పరచడానికి అసెంబ్లీకి పంపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

# అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే గ్యారంటీ పథకాల అమలు



**మొగుళ్లపల్లి, నవంబర్ 7, మనం న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన 100 రోజుల్లోనే ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తుందని భూపాలపల్లి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చేపట్టిన ప్రజా దీవెనయాత్ర లో భాగంగా మంగళవారం రోజు మండలంలోని అప్పయ్యపల్లి, కోర్కిశాల గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించగా ఆయా గ్రామాల మహిళలు మంగళ హరతులు ఇచ్చి, బంతిపూలు, కోలాటలతో స్వాగతం పలికారు. అనంతరం ఆయా గ్రామాల్లో నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో గండ్ర మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ఆశీర్వధించి గెలిపిస్తే నియోజకవర్గ ప్రజలకు పాలేరు కన్నా మిన్నగా సేవ చేస్తానని, ఇటీవల అకాల వరదలతో నియోజకవర్గంలోని చాలా గ్రామాలు తీవ్రంగా నష్టపోతే, వారిని పరామర్శించకపోగా ఆదుకున్న పాపాన పోలేదన్నారు. అక్రమంగా సంపాదించిన డబ్బులతో ఓట్లను కొనుగోలు చేయడానికి వస్తున్న వారికి ప్రజలే తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకుతోట కుమార్, గౌరవ అధ్యక్షుడు పడదెల ప్రకాష్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుదర్శన్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము, కాంగ్రెస్ నాయకులు మలసాని రాజేశ్వరరావు, చేలికా రాజలింగం, దాన వేణి మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ గుడి నిర్మాణానికి రూ.25 వేల విరాళం



**నర్మెట్ట, నవంబర్ 7, మనం న్యూస్ :** మండలంలోని వెల్దండలో గ్రామ ప్రజలు దాతల సహకారాలతో దుర్గమ్మ గుడి నిర్మాణానికి పనులు ప్రారంభించారు. ఈ క్రమంలో మండలంలోని ఇప్పలగడ్డ సర్పంచి నీరటి రాణి సుధాకర్ మంగళవారం నిర్మాణ కమిటీ సభ్యులకు తమ వంతుగా 25,000 అందజేశారు. ఈ సందర్భంగా నిర్మాణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి తోడ్పడుతున్న భక్తులందరికీ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో కమిటీ చైర్మన్ వంగ భూపాల్ రెడ్డి, కోశాధికారి జాజాల వెంకటరత్నం, కొంపెల్లి భాస్కర్, కళ్యాణ మల్లేశం, పుట్ట నరసింహులు, కొన్న సంపత్, దామెర నరసింహులు, కల్వకుంట్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు

## బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థిగా చల్ల నారాయణరెడ్డి




**కాటారం, నవంబర్ 7, మనం న్యూస్ :** మంథని నియోజకవర్గం నుంచి బహుజన్ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా చల్ల నారాయణరెడ్డి మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. పత్రాలను మంథనిలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి హనుమా నాయక్ కు అందజేశారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ప్రజలను మభ్యపెడుతూ మరో మారు మోసం చేసేందుకు వస్తున్నారని ప్రజలు ఆలోచించి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. బిఎస్పీ పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలని మంథని నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి దిశలో ముందుంచేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## బాధ్యులపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటాం

### -జిల్లా మెడికల్ హెల్త్ న్యూట్రిషన్ ప్రాజెక్ట్ అధికారి పద్మశ్రీ



**పర్వతగిరి, నవంబర్ 7, మనం న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీలు, బాలింతలకు ఇచ్చే న్యూట్రిషన్ కిట్లలో సరుకులు మాయమవుతున్నాయని బాధిత మహిళలు ఆందోళన చేపట్టి ఆసుపత్రి సిబ్బందిని నిలదీశారు. ఈ విషయమై ' ప్రభుత్వ ఆసుపత్రిలో న్యూట్రిషన్ కిట్ల సరుకులు మాయం' అనే శీర్షికతో నవంబర్ 7 న మనం జాతీయ తెలుగు దినపత్రిక లో ప్రచురితమైన కథనానికి సంబంధిత అధికారులు స్పందించారు. ఈ నేపథ్యంలో మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వరంగల్ జిల్లా మెడికల్ హెల్త్ న్యూట్రిషన్ ప్రాజెక్ట్ అధికారి పద్మశ్రీ మంగళవారం సందర్శించారు. న్యూట్రిషన్ కిట్లలో సరుకులు మాయమైన సంఘటనలో విచారణ నిర్వహించారు. సంఘటనకు బాధ్యులైన సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ జిల్లా ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా వైద్యాధికారికి రిపోర్ట్ చేయవలసిందిగా ఆదేశించారు. ఈ సందర్భంగా బాధ్యులపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# బిజెపితోనే అభివృద్ధి సాధ్యం



**నర్మెట్ట, నవంబర్ 7, మనం న్యూస్ :** బిజెపి తోనే దేశంలో అభివృద్ధి సాధ్యమవుతుందని కేంద్ర రాష్ట్రాలలో డబుల్ ఇంజన్ సర్కార్ వస్తేనే అన్ని వర్గాల వారు అభివృద్ధి చెందుతారని బిజెపి మండల శాఖ అధ్యక్షుడు ధరావత్ రాజు నాయక్ అన్నారు. హైదరాబాదు ఎల్బీ స్టేడియంలో మంగళవారం నిర్వహించనున్న ప్రధాని నరేంద్ర మోడీ బీసీ ల ఆత్మగౌరవ సభకు పార్టీ నాయకులతోకలిసి బయలుదేరిన ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కేంద్రం అందిస్తున్నవేనని రైతులకు 50 శాతం సబ్సిడీలో ఎరువులు ట్రాక్టర్లు బిజెపి సర్కార్ అందిస్తున్నదేనని గత నాలుగేళ్ల నుండి ఉచిత గా బియ్యం గ్రామ పంచాయతీలకు నిధులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు రూపాయలు మూడు లక్షలు సీసీ రోడ్లు ఉపాధి హామీలు పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నది కేంద్ర ప్రభుత్వమే అని ఆ నిధులు తమ వే అన్నట్టుగా టిఆర్ఎస్ నాయకులు చెప్పుకోవడం విడ్డూరమని అన్నారు. బీసీ లకు రాజ్యాధికారం ఎస్సీ ల వర్గీకరణ ఒక బీజేపీతోనే సాధ్యమని తెలిపారు రాష్ట్రంలో కాంగ్రెస్ టిడిపి బీఆర్ఎస్ లకు పాలన చూశారని ఒక్కసారి బిజెపికి అవకాశం ఇవ్వాలని ఆయన ప్రజలను కోరారు జనగామ జిల్లా కోసం పోరాడి జైలుకెళ్లిన స్థానిక నాయకుడైన బిజెపి అభ్యర్థి ఆరుట్ల దశమంత రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. సభకు వెళ్లిన వారిలో సుఖం అనిల్ కుమార్, జహంగీర్, సిద్ధులు, యాదగిరి, మధు, సంతోష్, పోత్రాజు, చెవుల రాజు, మోహన్, బాజా సంపత్, అవినాష్, అరవింద్, శ్రీనివాస్, రంజిత్, కిరణ్, నాగేష్, కృష్ణమూర్తి తదితరులు ఉన్నారు

# 6 గ్యారంటీల ప్రచారంలో కాంగ్రెస్ శ్రేణులు ముందంజ



**భీమదేవరపల్లి, నవంబర్ 7, మనం న్యూస్ :** భీమ దేవరపల్లి మండలం లోని కొప్పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని వార్డులో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున ప్రచారం మొదలుపెట్టారు పది సంవత్సరాల పాలనలో ప్రజలు చాలా నష్టపోయారని ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించు కొని పేదలకు అండగా ఉండే పార్టీని ఆదరించాలని ఇంటింటికి ఆరు గ్యారెంటీ లను, నవ వధువుకు లక్ష రూపాయలు తులం బంగారం ఇవ్వనున్నట్లు కాంగ్రెస్ శ్రేణులు ప్రచారం చేస్తున్నారు ప్రజల నుండి వస్తున్న స్పందనకు కాంగ్రెస్ సభ్యులు రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ప్రచారంలో స్పీడును పెంచారు. బీసీ నేత పొన్నం ప్రభాకర్ ఉద్యమ నేత ను గెలిపించుకుంటే నియోజకవర్గంలో అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉషా కోయిల ప్రకాష్, మాడుగుల గోపి, శ్రీరామోజు సమ్మయ్య, మీసా మహేష్, పొద్దుల సంపత్, నాగరాజు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలల్లో జోరుగా కాంగ్రెస్ గడప గడపకు ప్రచారం



**లింగాల ఘనపురం, నవంబర్ 7, మనం న్యూస్ :** స్టేషన్ ఘణపుర్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర గెలుపు కోసం కాంగ్రెస్ శ్రేణులు మండలంలోని అన్ని గ్రామాలల్లో జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు అందులో భాగంగా మండలంలోని బండ్లగూడెం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు పథకాల గురించి వివరిస్తూ అభ్యర్థి ఇందిర ను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొల్లూరి నర్సింహులు (శివ), జిల్లా నాయకుడు పోరెడ్డి మల్లారెడ్డి, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి కీసర దిలీప్ రెడ్డి, నియోజకవర్గం యూత్ అధ్యక్షులు అనిల్, మండల యూత్ అధ్యక్షులు సంపత్, ప్రచార కార్యదర్శి మోహన్, లింగాల ఘనపూర్ సర్పంచ్ విజయ మనోహర్, ఎంపిటిసి బిక్షపతి, గ్రామ అధ్యక్షుడు వేమల్ల వెంకట్ రెడ్డి, మాజీ సర్పజ్ సంజీవరెడ్డి, మండల ఉపాధ్యక్షులు రాజశేఖర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకు పెరుగుతున్న ఆదరణ



**పాలకుర్తి / పెద్ద వంగర, నవంబర్ 7, మనం న్యూస్ :** పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి హనుమాండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని మంగళవారం పెద్దవంగర మండలం నాయకులు తెలిపారు. పెద్ద వంగర మండలం కేంద్రంలోని రెడ్డి సమూహ మిత్రబృందం అధ్యక్షులు సంకేపల్లి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో 100 మంది రెడ్డి నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ నుండి నియోజకవర్గం ఇంఛార్జి ఝాన్సీ-యశస్విని రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగింది. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి, యశస్విని రెడ్డి మాట్లాడుతూ ప్రతి కార్యకర్తను కంటిపి రెప్పలా కాపాడుకుంటానని, నియోజకవర్గ అభివృద్ధి కి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దళితులంతా ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి కే మద్దతు

**-పరుగులు పెడుతున్న కారు ప్రతిపక్షాలు బేజారు..**
**-పెద్దిని గెలిపిద్దాం మంత్రిగా చూద్దాం..**
**-ఎస్సీసెల్ బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కల్లేపెల్లి సురేష్**



**చెన్నారావుపేట, నవంబర్ 7, మనం న్యూస్ :** మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో దళిత ముఖ్య నాయకుల సమావేశం నమిడ్ల సురేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సంపేట్ ఎస్సీసెల్ బిఆర్ ఎస్ డివిజన్ అధ్యక్షులు కల్లెపెల్లి సురేష్ హాజరై మాట్లాడుతూ యావత్ భారతదేశం లో దళిత బంధు ఏ రాష్ట్రంలో లేదని గుర్తు చేశారు. దళితులకి ఇంత గొప్ప అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి కేసీఆర్ కి ఎల్లప్పుడూ తెలంగాణ దళితులు ఋణపడి ఉంటామన్నారు. బిఅర్ఎస్ నర్సంపేట అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి వెంటే మేమంతా అంటూ దళితులను ధనవంతులు చేయుటకు దళిత బంధు పథకం ప్రవేశపెట్టిన కెసిఆర్ కి నర్సంపేట నియోజకవర్గ దళితులు ఋణపడి ఉంటారు అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత పెద్ది సుదర్శన్ రెడ్డికి దళిత జాతి పక్షాన పాడిగేదలు, స్కిల్ డెవలప్ కోచింగ్ సెంటర్స్, విద్యార్థులకు ఎస్ఐ, కానిస్టేబుల్ కు శిక్షణ రాష్ట్రంలో ఎక్కడ లేని విదంగా నర్సంపేట డివిజన్ లో కుట్టు మిషన్ శిక్షణ, కుట్టు మిషన్ల పంపిణీ పథకం చేపట్టారు. ఇవేకాకుండా అనేకరకాలుగా నర్సంపేట ను అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది రెడ్డికి గెలుపు కోసం దళిత ప్రజలు పూర్తి మద్దతు తెలుపుతున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సమన్వయ కమిటీ సభ్యులు కోట దేవి రెడ్డి, ఎస్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి అరేపల్లి బాబు, జిల్లా అధ్యక్షుడు మైసి శోభన్మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు సాదు నర్సింగరావు, మార్కెట్ డైరెక్టర్ మాదాసి కుమారస్వామి, నెక్కొండ ఎసిసెల్ అధ్యక్షుడు ఎదునూరి రమేష్, దుగ్గొండి మండల ఎస్ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్, గోరకటి రాజ్‌కుమార్, బిఆర్ఎస్ మండల సమన్వయ కమిటీ సభ్యులు టేకుల స్వామి, కాడగండ్ల యకయ్య, నర్మెట సాంబయ్య, పసునూరి యాకుబ్, కొమ్ముల బాలజోజి, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపురం అడవుల్లో అటవీ పరిశోధన సంస్థ విద్యార్థుల పరిశోధన





**వెంకటాపురం నుగూరు, నవంబర్ 7, మనం న్యూస్ :** ములుగు జిల్లా వెంకటాపురం ఫారెస్ట్ సబ్ డివిజన్ పరిధిలోని వెంకటాపురం, వాజేడు మండలాల్లోని రిజర్వ్ ఫారెస్ట్ లో అటవీశాఖ చేపట్టిన అడవుల సంరక్షణ, మొక్కల పెంపకం, ఇతర అంశాలపై పరిశోధనలు చేసేందుకు సిద్దిపేట యూనివర్శిటి కాలేజీ నుండి ఐదుగురు విద్యార్థుల బృందం వెంకటాపురం వచ్చింది. వెంకటాపురం రేంజ్ లో అటవీ శాఖ అధికారుల సహకారంతో ఫారెస్టు రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ సిద్దిపేట యూనివర్సిటీ నుండి బిఎస్సి (ఫారెస్ట్రి) నాలుగో సంవత్సరం విద్యార్థులైన శ్రావణి, శ్రీజ, శేత, కరాడ్, స్వప్న, శాలమ్, శృతి, లయ తదితర బీఎస్సీ ఫారెస్ట్ నాలుగో సంవత్సరం విద్యార్థినిలు పదిరోజుల పాటు అడవుల్లో ప్రాక్టికల్ రీసెర్చ్ చేసేందుకు, యూనివర్సిటీ అధికారులు ఆదేశాల మేరకు, ములుగు జిల్లా ఫారెస్ట్ అధికారి ఆదేశంపై వెంకటాపురం ఫారెస్ట్ డివిజన్లో రీసెర్చ్ చేస్తున్నారు. మొత్తం నాలుగు సంవత్సరాల డిగ్రీ కోర్సులో ఫైనల్ ఇయర్లో ప్రాక్టికల్ రీసెర్చ్ అతి ముఖ్యమైనదని విద్యార్థినులు తెలిపారు. ఈ మేరకు వెంకటాపురం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ చంద్రమౌళి ఆధ్వర్యంలో ఆయన ఆదేశం పై ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ దేవా, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు భవాని, ఇంకా పలువురు మహిళా బీట్ ఆఫీసర్లు ఫారెస్ట్రీ శిక్షణ విద్యార్థులకు అవగాహన కల్పించారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్రస్తుతం అడవుల్లో చేపడుతున్న చేపట్టిన ప్లాంటేషన్, మొక్కల పెంపకం, సెంట్రల్ నర్సరీ, మట్టి కోతకు గురి కాకుండా ఉండే చర్యలు, అడవుల సంరక్షణ, అడవుల పెంపకం, వాటి రక్షణ చర్యలు, కందకాలు, ఇంకుడు గుంతలు, వన్య ప్రాణులకు వేసవిలో మంచినీటి ఎద్దడి నివారణ కోసం తవ్విన కుంటలు, నీరు తదితర అనేక అంశాలపై అటవీ శాఖ అధికారులు శిక్షణ విద్యార్తినులకు ప్రాక్టికల్ గా అవగాహన కల్పించారు. అలాగే 1933 వ సంవత్సరంలో అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం నాటిన వెంకటాపురం శివారు లోని టేక్ ప్లాంటేషన్ గురించి ప్రాక్టికల్స్ విద్యార్థులకు వివరించారు. వాటి ప్రాముఖ్యత, వాటి పెరుగుదల తదితర అంశాలపై ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ దేవా, బీట్ ఆఫీసర్ భవాని, ఇతర మహిళ బీట్ ఆఫిసర్లు విద్యార్థులు తో వెంట ఉండి అవగాహన కల్పించారు. విద్యార్థులందరికీ అటవీ శాఖ ఉన్నతాధికారుల ఆదేశంపై వెంకటాపురం మండల కేంద్రంలోని అటవీ శాఖ అతిథి గృహంలో బస ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు మాట్లాడుతూ ప్రాక్టికల్స్ ఎంతో ముఖ్యమైనవని, తదుపరి బిఎస్‌సి ఉత్తీర్ణత అనంతరం పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో ఎంఎస్‌సి ఫారెస్ట్రీ ఉన్నత విద్య కూడా చదువుకుంటామని తెలిపారు. పిజి తదుపరి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందుబాటులోకి వస్తాయని విద్యార్థినిల బృందం తెలిపింది. వెంకటాపురం ఫారెస్ట్ అధికారులు, సిబ్బంది తమ విద్యార్థినుల బృందానికి పూర్తిస్థాయి సహాయ సహకారాలు అందిస్తున్నారని, ఈ సందర్భంగా వారికి విద్యార్థినుల బృందం కృతజ్ఞతలు తెలియజేసింది.

# స్వతంత్ర అభ్యర్థిగా పెద్ది వెంకట్ రెడ్డి నామినేషన్



**పాలకుర్తి, నవంబర్ 7, మనం న్యూస్ :** అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా స్వతంత్ర అభ్యర్థిగా మాధవ పెద్ది వెంకట్ రెడ్డి మంగళవారం నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా పెద్ది వెంకటరెడ్డి మాట్లాడుతూ అధిక ద్వారా పార్టీలు పాలకుర్తి నియోజకవర్గన్ని అభివృద్ధి చేయలేదని నన్ను పాలకుర్తి ఎమ్మెల్యేగా గెలిపిస్తే తెలంగాణ రాష్ట్రంలోని అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు.

## తెలంగాణకు ద్రోహం చేసే కాంగ్రెస్, బీజేపీలకు ఓట్లు వేసి వృధా చేసుకోవద్దు చల్లా ధర్మారెడ్డి



**వరంగల్ టౌన్, నవంబర్ 7, మనం న్యూస్ :** కాంగ్రెస్, బీజేపీ లకు విలువైన ఓటు వేసి వృధా చేయొద్దని, ఆ రెండు పార్టీలు ఒకటేనని వారికి అధికారం కట్టబెడితే మరోసారి తెలంగాణను ఆంధ్రలో విలీనం చేసి ఇక్కడి సంపదను కొల్లగొడుతారని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం జిడబ్ల్యూఎంసీ 16,17 డివిజన్ల పరిధిలోని జాన్‌పాక, ఆదర్శ నగర్ గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మంగళ హారతులు, పూలతో స్వాగతం పలికారు. డప్పు చప్పుళ్ళ మధ్య పాదయాత్రగా ఇంటింటికి తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ ఓటు అమూల్యమైనదని ఒక్క ఓటు తప్పు జరిగితే తెలంగాణ మళ్ళీ అంధకారం అవుతుందన్నారు. నిత్యం ప్రజల్లో ఉండే నాయకుడు కావాలా, ఎన్నికలప్పుడే కనిపించి ఆ తర్వాత కనిపించకుండా పోయే నాయకుడు కావాలో ఆలోచించుకోవాలన్నారు. సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యమని మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి అభివృద్ధికి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మార్కెట్ కమిటీ సభ్యులు, గ్రామస్థులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఈటెల రాజేందర్ ను ముఖ్యమంత్రి చేయాలి



**వరంగల్, నవంబర్ 7, మనం న్యూస్ :** తిరుమలగిరి గ్రామానికి చెందిన దూడం భాస్కర్ లేఖకు బీజేపీ జాతీయ పార్టీ స్పందన తెలంగాణలో రాజకీయ పరిణామాలు ప్రజల అభిప్రాయం మనోగతం గత మూడు నెలల క్రితం బీజేపీ జాతీయ పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డా కి లేఖ రాశారు తెలంగాణలో బీజేపీ పక్షాన బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి రాష్ట్రంలో అన్నివర్గాలవారితో అనుబంధం ఉన్నవ్యక్తి తెలంగాణ ఉధ్యమ సమయంలో కీలకమైన వ్యక్తి ఈటెల రాజేందర్ ప్రస్తుతం హుజారాబాద్ బీజేపీ శాసన సభ్యులు ని తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి అభ్యర్తిగా ప్రకటించాలి అని అ దిశగా విశ్లేషణ చేయాలి అని ఢిల్లీ లోని బీజేపీ జాతీయ పార్టీ కార్యాలయానికి లేక ద్వారా 07-07-2023 న ఢిల్లీ లోని బీజేపీ ప్రధాన కార్యాలయనికి లేఖ ద్వార బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా కి తెలియ చేశారు తిరుమలగిరి గ్రామానికి ప్రముఖుల లేఖల ప్రత్యుత్తరాలు అందుకోబడ్డ గ్రామం తిరుమలగిరి సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి ఎన్‌వి రమణ, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిలి సై సౌందర రాజన్ ప్రముఖులు ప్రత్యుత్తరం పంపినట్లునట్లు దూడం భాస్కర్ తెలియచేశారు.

## ఉపాధ్యాయుడికి వీడ్కోలు తెలిపిన పూర్వ విద్యార్థులు



**పాలకుర్తి, నవంబర్ 7, మనం న్యూస్ :** మండలంలోని విస్నూర్ గ్రామ జెడ్ పి హెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయులు గోవర్ధనగిరి బదిలీ పై వెళ్తున్న వెంకటేశ్వర్లను ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించి మంగళవారం సన్మానించారు. ఉద్యోగులు బదిలీ కావడం సహజమని, వెంకటేశ్వర్లు పాఠశాలకు, విద్యార్థులకు సేవ చేశాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చెర్మెన్ ఎర్రబెల్లి రాఘవరావు. సర్పంచ్ నకీర్త యాకయ్య.ఎంపీటీసీ మాటూరి యాకయ్య. స్కూల్ కమిటి మెంబెర్ సురేష్ రావు. స్కూల్ చెర్మెన్ బేజాడి సంపత్.పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ లో చేరిన బిజెపి జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు గోనె రాజిరెడ్డి



**కాటారం, నవంబర్ 7, మనం న్యూస్ :** కాటారం మండలం దామరకుంట గ్రామానికి చెందిన బిజెపి జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు గోనె రాజిరెడ్డి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ గోనె రాజిరెడ్డికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు గెలుపు కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సంతోషం శ్రీనివాస్ రెడ్డి, పుట్ట ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లోకి రిటైర్డ్ ఏఎస్ఐ వీరారెడ్డి



**మొగుళ్ళపల్లి, నవంబర్ 7, మనం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలం ములకలపల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ ఏఎస్ఐ పులి వీరారెడ్డి భూపాలపల్లి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్తన్న ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు ఆయనతోపాటు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పులి మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ వేముల చంద్రమౌళి మరియు 200 మంది చేరారు. ఈ సందర్భంగా గండ్ర సత్తన్న మాట్లాడుతూ రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే మేనిఫెస్టోలో తెలిపిన విధంగా ఆరు సూత్రాలు అమలు పరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు, ఆకుతోట కుమారస్వామి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుదర్శన్ గౌడ్, జిల్లా నాయకులు తక్కలపల్లి రాజు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నీల రాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు వెన్నం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## అరూరి రమేష్ పర్యటన విజయవంతం చేయాలి



**పర్వతగిరి, నవంబర్ 7, మనం న్యూస్ :** వర్ధన్నపేట నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ ఎన్నికల ప్రచార పర్యటనను జయప్రదం విజయవంతం చేయాలని వర్ధన్నపేట బీఆర్ఎస్ పార్టీ ఎలక్షన్ అబ్జర్వర్ కరిమిళ్ళ బాబురావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పర్వతగిరి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో మంగళవారం అన్ని గ్రామాల పార్టీ సమన్వయకర్తలతో మీటింగ్ నిర్వహించారు. బుధవారం మండలంలోని పర్వతగిరి మండల పరిధిలోని పలు గ్రామాల్లో వర్ధన్నపేట నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ ప్రచార కార్యక్రమం ఉందని,పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమాన్ని గ్రామాల్లో విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కుమార్, ఎంపీపీ కమల, జెడ్పిటిసి సింగులాల్, వైస్ ఎంపీపీ రాజేశ్వరరావు, పర్వతగిరి ఎంపీటీసీ మాదుగుల రాజు, మాజీ జెడ్పిటిసి మేడిశెట్టి రాములు, నాయకులు కొయ్యల రాజు, ఏకాంతం, జితేందర్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రోజు రోజుకూ మంత్రి ఎర్రబెల్లికి పెరుగుతున్న మద్దతు

**పాలకుర్తి, నవంబర్ 7, మనం న్యూస్ :** రోజు రోజుకూ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కి ప్రజల మద్దతు పెరుగుతున్నది. వివిధ వర్గాలు, సామాజిక సంఘాలు, దయాకర్ రావుకు మద్దతుగా నిలుస్తున్నాయి. వివిధ పార్టీలు, సామాజిక వర్గాలకు చెందిన అనేక మంది మంగళవారం బిఅర్ఎస్ లో చేరితుండగా, మరికొందరు తమ మద్దతు తెలుపుతూ మంత్రిని కలుస్తున్నారు. కొడకండ్ల మండలం రామన్నగూడెం కి చెందిన శ్రీ కృష్ణ గొర్రెల పెంపకం దారుల సంఘం కు చెందిన 41 కుటుంబాల యాదవ సంఘం కార్యవర్గం, సభ్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు కి మద్దతు తెలిపారు. పాలకుర్తి కి చెందిన మాదిగ సామాజిక వర్గ నాయకుడు ఎడవల్లి పెద్ద సోమయ్య ఈ రోజు మంత్రి ఎర్రబెల్లి ని పాలకుర్తి బిఅర్ ఎస్ పార్టీ కార్యాలయంలో కలిసి, ఆ పార్టీ లో చేరారు. అలాగే పాలకుర్తి మండల బీజేపీ యూత్ అధ్యక్షుడు, రాఘవాపురం గ్రామానికి చెందిన



పూజారి మహేష్ మంత్రి దయన్న సమక్షంలో బిఅర్ఎస్ లో చేరారు. కాగా రాయపర్తి మండలం కొలన్ పల్లికి చెందిన వివిధ పార్టీలకు చెందిన అనేకమంది యువకులు మంత్రి ఎర్రబెల్లి ని పాలకుర్తిలో కలిసి తమ మద్దతు తెలిపారు.పాలకుర్తి మండలం తొర్రూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు పసులాది యాకస్వామి, పసులాది ఆంజనేయులు, రేగుల రాములు ముదిరాజ్ తదితరులు బిఅర్ఎస్ లో చేరారు. పాలకుర్తి మండలం చెన్నూరు గ్రామంలోని కాంగ్రెస్ నాయకులు పిట్టల పెద్ద కొండయ్య, పండుగ నర్సయ్య లు బిఅర్ఎస్ లో చేరారు.మండల కేంద్రమైన పెద్ద వంగర కు చెందిన పలువురు మహిళలు కలిసి వచ్చి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును కలిసి తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. కొద్దిసేపు మంత్రితో కలిసి వాళ్లంతా గ్రామాల్లోని తాజా పరిస్థితులను వివరించారు. రోజురోజుకు మంత్రికి, బి అర్ ఎస్ పార్టీకి మద్దతు పెరుగుతున్నది అన్నారు. ప్రత్యేకించి మహిళలు అంతా మంత్రికి అండగా ఉన్నామని తెలిపారు. ఈ వేర్వేరు సందర్భాలలో వారిని ఉద్దేశించి మంత్రి మాట్లాడారు. ప్రజలు తమకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడిని ఎన్నుకోవాలని చెప్పారు. ఇలా వచ్చి అలా వెళ్ళే వాళ్ళతో ఏమీ ఒరగదని తెలిపారు. బిఅర్ఎస్ అంటేనే ఇంటి పార్టీ, నేను మీ కుటుంబ సభ్యుడిని, మీ కష్ట సుఖాల్లో పాలు పంచుకునే వాడిని, మీకు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటాను. అని మంత్రి చెప్పారు. మీరంతా మిగతా ప్రజల మద్దతు కూడగట్టాలని కోరారు. ఈ ఎన్నికల్లో తమకు మద్దతుగా నిలవాలని చెప్పారు. అందుకు వాళ్లంతా మంత్రికే ఈ ఎన్నికల్లో ఓటు వేసి గెలిపిస్తమని హామీ ఇచ్చారు. కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమయపాలన పాటించండి..ప్రజలకు అందుబాటులో ఉండండి

**- వైద్య సిబ్బందికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ ఆదేశం**

**మొగుళ్లపల్లి, నవంబర్ 7, మనం న్యూస్:** సమయపాలన పాటించండి. .ప్రజలకు అందుబాటులో ఉండండి.. మెరుగైన వైద్య సేవలను అందించండి.. మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకోండని జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని



పిడిసిల్ల సబ్ సెంటర్ తో పాటు మొగుళ్లపల్లి మండల ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిడిసిల్ల సబ్ సెంటర్ లో నూతనంగా నిర్మిస్తున్న భవన నిర్మాణాన్ని పరిశీలించారు. అదేవిధంగా సబ్ సెంటర్ లో రికార్డులను తనిఖీ చేసి ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ స్వప్న మరియు ఏఎన్ఎం, ఆశాలకు తగు సూచనలు చేశారు. అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళా గూర్చి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందికి, ఏఎన్ఎంలకు, ఆశాలకు పూర్తిగా వివరణ ఇచ్చారు. మహిళల ఆరోగ్య పరీక్షల గురించి ప్రతి గ్రామంలోని మహిళలకు తెలియజేసి, ఎక్కువ సంఖ్యలో మహిళలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించి వైద్య పరీక్షలు చేయించాలని ఆదేశించారు. ఈ క్రమంలో మండల వైద్యాధికారిణి డాక్టర్ పోరండ్ల నాగరాణి విధుల్లో చేరినప్పటి నుండి ఓపిల సంఖ్య పెరగడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారిణి డాక్టర్ పోరండ్ల నాగరాణితో పాటు డాక్టర్ నవత, సబ్ సెంటర్ డాక్టర్లు, ఏఎన్ఎంలు, ఆశాలు, హాస్పటల్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# ఎంపీటీసీ, రైతు బంధు సమితి సభ్యత్వానికి రాజీనామా చేసిన ఎర్రబెల్లి దంపతులు

**మొగుళ్లపల్లి, నవంబర్ 7, మనం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన ఎర్రబెల్లి వనిత పున్నం-చందర్ రావు దంపతులు మొగుళ్లపల్లి ఎంపీటీసీ పదవికి, రైతు బంధు సమితి సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. వారి రాజీనామా పత్రాలను జడ్పీ సీఈవో, జిల్లా వ్యవసాయ శాఖ అధికారులకు అందజేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి వనిత పున్నం చందర్ రావులు విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ ప్రస్థానం నుండి ఎన్నో పోరాటాలు చేశామని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎన్నో ఒడిదొడుగులను ఎదుర్కొని, ప్రజల కష్టసుఖాలలో



పాలుపంచుకున్న మమ్మల్ని ఆదరించి జిల్లాలో అత్యధిక మెజార్టీతో ఎంపీటీసీగా గెలిపించిన మొగుళ్లపల్లి ప్రజలకు, మాకు అన్ని విధాలుగా సహకరించిన బిఆర్ఎస్ పార్టీ అధిష్టానానికి జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. ఎంపీటీసీగా గెలుపొందినప్పటి నుండి మాకు ఉన్న పరిచయాలతో మొగుళ్ళపల్లిలో కొన్ని అభివృద్ధి పనులు చేసినప్పటికీ, రైతుబంధు సమితి సభ్యునిగా రైతులకు, ఎంపీటీసీగా గెలిపించిన ప్రజలకు ఎంతో సేవ చేయాలనుకున్న స్థానికంగా ఉన్న మండల, గ్రామ ప్రజా, ప్రతినిధులు సహకరించకపోవడంతో పాటు దళిత బంధు, గృహ లక్ష్మీ, బీసీ బంధులాంటి పథకాలకు లబ్ధిదారులను ఎంపిక చేసే సమయంలో తనకు ఎలాంటి సమాచారం అందించకపోవడంతో మనస్థాపం చెంది ఎంపీటీసీ పదవికి, రైతుబంధు సమితి సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. మా మీద నమ్మకంతో గెలిపించిన ప్రజలకు, రైతులకు మేము అనుకున్న రీతిలో న్యాయం చేయలేకపోయినందున రాజీనామా చేస్తున్నందుకు మమ్మల్ని క్షమించగలరని వారిని వేడుకుంటున్నట్లు ఎర్రబెల్లి దంపతులు తెలిపారు.